**04–02–2020**

**అమరావతి**

- **అమరావతి: ఆస్పత్రుల్లో నాడు–నేడు, సబ్‌సెంటర్ల నిర్మాణం, కంటి వెలుగు, ఆరోగ్యశ్రీ, ఆరోగ్యకార్డుల జారీపై సీఎం వైయస్.జగన్ మోహన్ రెడ్డి సమీక్ష**
- **వైద్యారోగ్యశాఖ మంత్రి ఆళ్లనాని, సీఎస్, అధికారులు హాజరు**

## ఆస్పత్రుల్లో నాడు– నేడు కార్యక్రమంపై ముఖ్యమంత్రి సమీక్ష

- జిల్లా ఆస్పత్రులను బోధనాసుపత్రులుగా మార్చడంపై దృష్టిపెట్టాలన్న సీఎం - దీనివల్ల సిబ్బంది కొరత తీరే అవకాశాలుంటాయని, సరిపడా సీట్లు అందుబాటులోకి వస్తాయన్న సీఎం
- ప్రస్తుతం ఉన్న విధానం చాలా పాతది అని, కొత్త విధానాలపై ఆలోచనలు చేయాలన్న సీఎం
- 9 చోట్ల బోధనాసుపత్రులు పెట్టేందుకు అవకాశాలున్నాయని చూచాయగా తెలిపిన అధికారులు
- 4–5 ఆస్పత్రుల్లో వెంటనే ఈ ప్రతిపాదనను అమలు చేయవచ్చని సీఎంకు వెల్లడి
- ప్రతి పార్లమెంటుకూ ఒక బోధనాసుపత్రి ఉండేలా చూడాలన్న సీఎం
- ఈ బోధనాసుపత్రులను స్వయంశక్తితో నడిచేలా ఆలోచన చేయాలన్న సీఎం
- ప్రజారోగ్య రంగంపై ఇదివరకటి ప్రభుత్వాలు ఆలోచన చేయలేదు ..... అందువల్లే ఇవాళ పరిస్థితులు ఇంత దారుణంగా ఉన్నాయి: సీఎం
- భవిష్యత్తు తరాలకు మెరుగైన ఆరోగ్య వ్యవస్థను అందించడానికి కృతనిశ్చయంతో ఉన్నాం: సీఎం

- ప్రతిపార్లమెంటు నియోజకవర్గానికొక  బోధానుసుపత్రి ఏర్పాటుచేసి, భవిష్యత్తులోనూ అవి మెరుగ్గా నడిచేలా ఒక ప్రణాళిక తయారుచేయాలన్న సీఎం

## ఆరోగ్య ఉపకేంద్రాల (సబ్‌సెంటర్లు) నిర్మాణంపై సీఎం సమీక్ష

- నాడు– నేడు లో చేపట్టే పనులు నాణ్యంగా ఉండాలన్న సీఎం
- నాడు – నాడులో భాగం ఈ కింద వాటిలో పనులు
- 1,138 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 52 ఏరియా ఆస్పత్రులు, 169 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో నాడు – నేడు కింద అభివృద్ధి పనులు, కొన్నిచోట్ల కొత్త నిర్మాణాలు
- 11 మెడికల్ కాలేజీలు, 6 బోధనాసుపత్రుల్లో నాడు– నేడు కింద పనులు
- 13 జిల్లా ఆస్పత్రుల్లో కూడా నాడు –నేడు కింద పనులు
- కొత్తగా 7 మెడికల్‌కాలేజీలలు, 8 సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు, 1 క్యాన్సర్ హాస్పటిల్, 7 నర్సింగ్ కాలేజీలు
- పార్లమెంటు నియోజకవర్గానికో బోధనాసుపత్రి ఉండేలా చూడాలన్న సీఎం
- ప్రస్తుతం ఉన్న 11 కాలేజీలకు అదనంగా ప్రతిపాదిస్తున్న కాలేజీలతో కలిపి కనీసం 27 నుంచి 28 కాలేజీలు అవుతాయన్న సీఎం
- దీంతో భవిష్యత్తులో డాక్టర్లు, సిబ్బంది కొరత లేకుండా ఉంటుందన్న సీఎం
- రాష్ట్రంలోని సూపర్ స్పెషాల్టీ మెడికల్ కోర్సులపైనా దృష్టిపెట్టాలన్న సీఎం
- రాష్ట్రాన్ని ఐదు జోన్లుగా ఏర్పాటు చేసుకుని ఇక్కడ ఈ సూపర్ స్పెషాల్టీ కోర్సుల ఏర్పాటుపై దృష్టిపెట్టాలన్న సీఎం

- కర్నూలు–కడప–అనంతపురం, ప్రకాశం–నెల్లూరు–చిత్తూరు, కృష్ణా–గుంటూరు, ఉభయగోదావరి, ఉత్తరాంధ్ర జోన్లవారీగా సంబంధిత కాలేజీల్లో సూపర్‌స్పెషాల్టీ కోర్సులపై దృష్టిపెట్టాలన్న సీఎం
- ఇంత పెద్దస్థాయిలో ఆస్పత్రులు, మెడికల్ కాలేజీలు ఏర్పాట చేస్తున్నందున ఒకే యూనివర్శిటీ పర్యవేక్షించడం కష్టమవుతుందని, దీనికోసం రాష్ట్రంలోని మూడు ప్రాంతాలకూ మూడు మెడికల్ యూనివర్శిటీలను ఏర్పాటుపై దృష్టిపెట్టాలన్న ముఖ్యమంత్రి
- వాటి పరిధిలోని మెడికల్‌కాలేజీలు, ఆస్పత్రుల నిర్వహణ అంశాలపై సమగ్రమైన విధానం ఉండాలన్న సీఎం
- ఈ ఏడాది మేనెల నాటికి వైద్య–ఆరోగ్యశాఖలో కావాల్సిన సిబ్బందిని రిక్రూట్ చేసుకోవాలని సీఎం ఆదేశం
- ఆ తర్వాత ప్రజలకు వైద్య సేవల్లో ఎలాంటి లోపం ఉండకూడదని సీఎం ఆదేశం
- అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఏప్రిల్ నుంచి డబ్ల్యూహెచ్‌ఓ, జీఎంపి (గుడ్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాక్టీస్) ప్రమాణాలతో కూడిన మందులు పంపిణీకి ఆదేశం
- మూడో విడత కంటి వెలుగు ఫిబ్రవరి 17 నుంచి ప్రారంభం
- అవ్వా తాతలకు స్క్రీనింగ్
- దాదాపు 10 లక్షల మందికి శస్త్రచికిత్సలు అవసరమవుతాయని అంచనా వేశామన్న అధికారులు
- జులై వరకూ మూడో విడత కంటి వెలుగు
- ఆపరేషన్లు ఎక్కువగా చేయాల్సి ఉన్నందున ఇంకా ఎక్కువ సమయంపట్టే అవకాశం ఉంటుందన్న అధికారులు

- స్క్రీనింగ్, లోపాల గుర్తింపు, కంటి అద్దాల పంపిణీ, ఆపరేషన్లు అన్నీ సమకాలంలో జరుగుతాయన్న అ«ధికారులు
- ఆస్పత్రుల్లో నాడు – నేడు కార్యక్రమాన్ని కర్నూలులో ప్రారంభించనున్న సీఎం
- అదే రోజు సబ్‌సెంటర్ల నిర్మాణానికి శంకుస్థాపన, మూడోవిడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించనున్న సీఎం
- డయాబెటీస్, హైపర్ టెన్షన్, క్యాన్సర్, టీబీ, లెప్రసీల గుర్తింపునకు త్వరలో విస్తృతంగా పరీక్షలు
- ఏప్రిల్ 1నుంచి ప్రారంభం, గుర్తించిన వారికి వైద్యం
- ఈ వివరాలు ఆరోగ్య కార్డులో పొందుపరచనున్న అధికారులు
- మార్చి 15 కల్లా అందరికీ హెల్త్ కార్డులు
- ఫిబ్రవరి 17న అనీమియా ముక్త్ భారత్
- ఐఎఫ్ఏ టాబ్లెట్లు, సిరప్ పంపిణీ
- వారానికి రెండు సార్లు
- 2.85,94,666 మంది పిల్లలు, యువతీ యువకులు, తల్లులు, గర్భిణులపై దృష్టి
- అవసరం ఉన్నా లేకున్నా సిజేరియన్‌లపై సీఎం ఆందోళన
- సిజేరియన్ లేకుండా సహజ ప్రసవాలను ప్రోత్సహించాలన్న సీఎం
- ఆ మేరకు వైద్యులకు సూచనలు చేయాలన్న సీఎం
- తల్లులకు అవగాహన కల్పించాలన్న సీఎం
- సదరం సెంటర్లు 52 నుంచి 167కు పెంపు
- వారానికి 8,680 మందికి స్లాట్లు

- డిసెంబర్ 3 నుంచి ఫిబ్రవరి 3 వరకూ 20,642 మందికి సర్టిఫికెట్ల జారీ
- ఆరోగ్యశ్రీ కింద 1.63 కోట్ల మందిని నవశకం కింద అర్హులుగా గుర్తించిన అధికారులు, మార్చి 15లోగా కార్డులు
- హైదరాబాద్‌లో 72, చెన్నై 23, బెంగుళూరు 35 ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు
- ఇప్పటివరకూ 3 వేలమంది రోగులకు చికిత్స
- రూ. 5 లక్షలలోపు ఆదాయం ఉన్న వారికి ఆరోగ్యశ్రీ కార్డులు
- వచ్చిన దరఖాస్తుల్లో 67వేల మంది అర్హులుగా తేల్చిన అధికారులు - వారికి ఆరోగ్యశ్రీ కార్డులు జారీ
- వైయస్సార్ ఆరోగ్య ఆసరా కింద 46,725 మందికి ఫిబ్రవరి 2 వరకూ రూ.33.14 కోట్లు పంపిణీ
- ఆస్పత్రి నుంచి రోగి డిశ్చార్జి అవుతున్న సందర్భంలోనే రోగుల విశ్రాంతి సమయానికి ఇవ్వాల్సిన డబ్బును చేతిలో పెట్టాలన్న సీఎం
- మరింత సమర్థవంతంగా కార్యక్రమం చేపట్టాలన్న సీఎం
- తీవ్ర రోగాలతో బాధపడుతున్న వారికి ఇస్తున్న పెన్షన్లపై సీఎం ఆరా
- వీరిపై మానవతా దృక్పథం చూపించాలన్న సీఎం
- అర్హులు ఎవ్వరూ కూడా మిగిలిపోకూడదన్న సీఎం
- ఎవరైనా మిగిలిపోతే వాలంటీర్లను వినియోగించుకుని గుర్తించాలన్న ముఖ్యమంత్రి
- పశ్చిమగోదావరిలో రూ.1000 దాటితే ఆరోగ్యశ్రీ వర్తింపుపై పైలట్ ప్రాజెక్టుపై సీఎం సమీక్ష
- అమలు వివరాలను సీఎంకు తెలిపిన అధికారులు